# రబీ వరి యాజమాన్య పద్ధతులు

**నారుమడి లో**

- 100 చదరపు మీటర్లకు – 500 కేజీల పశువుల ఎరువు / కంపోస్టు వేయాలి.
- లీటరు నీటికి 1 గ్రా చొప్పున కర్బెండాజిమ్ కలిపిన మందు ద్రావణంలో 24 గంటల పాటు విత్తనాన్ని నానబెట్టి మండె కట్టాలి.
- ముందుగా మొలకెత్తిన 25 కేజీల విత్తనాన్ని 100 చదరపు మీటర్లలో చల్లాలి.
- నారు మడిలో 2 కేజీల యూరియా + 3 కేజీల సూపర్ ఫాస్ఫేట్ + 1 కేజీ పొటాష్ లను వేయాలి.
- నారు మడిలో కలుపు నివారణకు, నారు పోసిన 7–10 రోజులకు 300 మి.లీ బెంథియోకార్బ్ పిచికారి చేయాలి (లేదా) 200 మి.లీ బ్యుటాక్లోర్ మందును పొడి ఇసుకలో కలిపి చల్లాలి.
- నారు పోసిన 10 రోజులకు 600 గ్రా కార్బోఫ్యురాన్ గుళికలను వేయాలి.

**నాటే పొలంలో**

- పచ్చి రొట్ట పైర్లను పండించి పొలంలో తొక్కించాలి.

**నాటే 2/3 వారాలకు ముందు**

- పొలాన్ని బాగా దుక్కి చేసి దమ్ము చేయాలి మూడవసారి నాటే ఒక వారం ముందు బాగా దమ్ము చేయాలి.

**వరి నారు నాటి ముందు ఆఖరి దుక్కిలో**

- యూరియా (35 కేజీలు) + సూపర్ ఫాస్ఫేట్ (150 కేజీలు) + పొటాష్ (25 కేజీలు)
- (ప్రతి 3 సంవత్సరాల కొకసారి) జింక్ సల్ఫేట్ (20 కేజీలు) వేయాలి
- 4–6 ఆకులు కల్గిన బలమైన ఆరోగ్యవంతమైన నారును నాటాలి.

**నాటు దూరం :** దీర్ఘకాలిక రకాలకు – 20 సెం.మీ వరుసల మధ్య –15 సెం.మీ వరుసలోని మొక్కల మధ్య

- స్వల్ప కాలిక రకాలకు – 15 సెం.మీ వరుసల మధ్య – 10 సెం.మీ వరుసలోని మొక్కల మధ్య
- వరినాట్లను 3 సెం.మీ కంటే లోతుగా నాటరాదు. ఒక్కొక్క దుబ్బుకు 2–3 మొక్కలు నాటాలి.
- **నాటిన 4–6 రోజులకు :** బ్యుటాక్లోర్ 1.2 లీటర్లు లేక 12 కిలోలు (లేదా) బెంథియోకార్బ్ 1.2 లీటర్లను పిచికారి చేసినట్లైతే పలురకాల కలుపు మొక్కలను నియంత్రించవచ్చును.
- **నాటిన 15–25 రోజులకు :** యూరియా 35 కేజీలు వెదజల్లాలి.

- ★ వేప పిండి పూసిన యూరియాను చల్లడం మంచిది. (యూరియా 1 భాగం + వేప పిండి 1/5 భాగం + తగినంత తారు)

<u>నీటి యాజమాన్యం</u>

- నారు నాటే టప్పుడు – 2–3 సెం.మీ నీరు,
- నాటినప్పటి నుండి పైరు బాగా నిలదొక్కుకున్నంతవరకు – 5 సెం.మీ
- పిలకలు వేయు దశనుండి అంకురం ఏర్పడు దశవరకు – 2–3 సెం.మీ
- అంకురం ఏర్పడిన దశనుండి పంట కోయు 10 రోజుల ముందు వరకు – 5 సెం.మీ
- <u>అంకురం ఏర్పడు దశలో</u>
- 35 కేజీల యూరియా + 25 కేజీల పొటాష్ లను వేయాలి
- ఉల్లికోడు నివారణకు – ఫిప్రోనిల్ 2 మి.లీ/ఒక లీటరు నీటికి
- కంకి నల్లి నివారణకు – ప్రొఫెనోఫాస్ 2 మి.లీ/ఒక లీటరు నీటికి (లేదా) డైకోఫాల్ 5 మి.లీ/ఒక లీటరు నీటికి
- పొట్టకుళ్ళు నివారణకు – కార్బెండజిమ్ 1 గ్రాము/ఒక లీటరు నీటికి
- రెల్లరాల్చు పురుగు నివారణకు – ఎండోసల్ఫాన్ + డైక్లోరోవాస్
- పాముపొడతెగులు నివారణకు – ప్రొపికొనజోల్ 1 మి.లీ/ఒక లీటరు నీటికి (లేదా) హెక్సాకొనజోల్ 2 మి.లీ/ఒక లీటరు నీటికి
- కాండంకుళ్ళుతెగులు నివారణకు – ప్రొపికొనజోల్ 1 మి.లీ/ఒక లీటరు నీటికి (లేదా) హెక్సాకొనజోల్ 2 మి.లీ/ఒక లీటరు నీటికి (లేదా) కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు/ఒక లీటరు నీటికి
- ఆకుముడత నివారణకు – క్లోరోపైరిఫాస్ లేదా కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ పిచికారీ చేయాలి.
- కంకినల్లి నివారణకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ/ఒక లీటరు /డైకోఫాల్ మందులను పిచికారీ చేయాలి.
- సుడితెగులు నివారణకు – బుప్రోఫెజిన్ (అప్లాడ్) 300 మి.లీ / ఎకరాకు (లేక) ఇమిడాక్లోప్రిడ్ 50 మి.లీ 200 లీటర్ల నీటిలో
- అగ్గితెగులు నివారణకు – ఎకరాకు 120 గ్రాముల ట్రైసైక్లోజోల్ (లేక) 200 మి.లీ ఎడిఫెన్‌ఫాస్ 200 లీటర్ల నీటిలో
- కాండంతొలుచు పురుగు నివారణకు –కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు / ఒక లీటరు నీటికి